జగన్‌తోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్

చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు



నరసాపురం రూరల్: మొగల్తూరు మండలం రామన్నపాలెంలో మాట్లాడుతున్న చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బంగారు భవిష్యత్ ఉటుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. గురువారం మొగల్తూరు మండలంలోని రామన్నపాలెం గ్రామ సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొన్నారు. తొలుత ఆయా గ్రామాల ప్రగతి నివేదిక ఫ్లెక్సీలను ఆయన ఆవిష్కరించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో రూ.37కోట్లు ఈ ఒక్క సచివాలయం పరిధిలో ఖర్చు చేశామని ఆయన వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కైల సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యురాలు అయితం ధనలక్ష్మి, ఆకన దొరబాబు, సర్పంచ్ బందుల ఎలీషా, ప్రజా ప్రతినిధులు కర్రి ఏసుబాబు, అనంతపల్లి సుబ్రహ్మణ్యం, అయితం యుగంధర్, కొల్లాబత్తుల సత్యానందం, కడలి గోపి పాల్గొన్నారు.

లక్ష్మణేశ్వరంలో...

నరసాపురం మండలంలోని లక్ష్మణేశ్వరం-2 సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్నిసర్పంచ్ తిరుమాని వెంకట్రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల వివరాల బోర్డులను ఆవిష్కరించి, ప్రజలకు పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, ఎంపీపీ మైలాబత్తుల సోని, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, తిరుమాని కృష్ణంరాజు, దొంగ మురళీకృష్ణ, కడలి రాంబాబు, మత్తే సువర్ణరాజు, కడలి శ్రీనివాసు, మొల్లేటి నాగదేవి పాల్గొన్నారు.

నరసాపురం పట్టణంలో..

నరసాపురం: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలన్నా, పేద, మధ్య తరగతి ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు రావాలన్నా రాష్ట్రానికి మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని నరసాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ పేర్కొన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం పట్టణంలోని 2వవార్డు సచివాలయం పరిధిలోని 3,4,5 వార్డుల్లో కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందించిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బూసరపు జయ, కౌన్సిలర్లు వైకేఎస్, మల్లాడి కృష్ణవేణి, బొంతు రాజశేఖర్, కేసరి గంగరాజు, బర్రి జయరాజు నాయకులు గోరు సత్తిబాబు, కోటిపల్లి దొరయ్య, కాగిత శేషవేణి, పతివాడ మార్కెండేయులు తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొలు అర్బన్: ఆంధ్రప్రదేశ్‌లోని పేద, మధ్య తరగతి వర్గాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన అగ్రకులాల పేదలు విద్య, వైద్య, సామాజికంగా అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే కోరుకోవాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) చెప్పారు. పట్టణంలోని 21,22వార్డులకు సంబంధించి వెలమగూడెం సచివాలయం వద్ద గురువారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 21, 22వార్డుల్లో ప్రత్యక్షంగా రూ.20,51,63,778, అలాగే అభివృద్ధి పనుల నిమిత్తం రూ.4,69,45,945 లబ్ధి చేకూరిందని గుడాల గోపి చెప్పారు. కార్యక్రమంలో దెందులూరు నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు యడ్ల తాతాజీ, పట్టణ అధ్యక్షుడు చందక సత్తిబాబు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు తెన్నేటి కిషోర్, జేసీఎస్ జిల్లా కన్వీనర్ ఖండవల్లి వాసు, లోపింటి చిరంజీవి, బాకూరి సత్య నిరంజనరావు, బండి రమేష్, కొరగింజల హనుమంతరావు పాల్గొన్నారు. అలాగే మండలంలోని బల్లిపాడులో జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ భూపతిరాజు ఇందిరాదేవి, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు భూపతిరాజు వేణుగోపాలరాజు, మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, జేసీఎస్ కన్వీనర్ పార్శి వెంకటరత్నం, కోఆప్షన్ సభ్యులు తండా ఇస్సాక్‌రాజు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేటి సూర్యనారాయణ, సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు గుమ్మాపు పెద్దిరాజు పాల్గొన్నారు.

మల్లిపూడిలో..

పెనుమంట్ర: ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డివల్లే సాధ్యమవుతుందని మార్టేరు ఎంపీటీసీ సభ్యురాలు కర్రి అనురాధాజోగిరెడ్డి అన్నారు. గురువారం నెగ్గిపూడి గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మల్లిపూడి సెంటర్‌లో వైఎస్సార్ సీపీ జెండాను నాయకుడు దండు రామరాజు ఆవిష్కరించగా, గ్రామ పంచాయతీ వద్ద సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును అనురాధ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి బ్రోచర్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపాలకృష్ణారెడ్డి, సీనియర్ నాయకుడు గుడిమెట్ల బాలగంగాధర్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ కొవ్వూరి చిన్నారెడ్డి, గ్రామ కన్వీనర్ కుడిపూడి నీలిమాసత్యనారాయణ, గుడిమెట్ల కృష్ణారెడ్డి, యువజన నాయకులు జీవీ సతీష్ రెడ్డి, సానబోయిన విష్ణు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపాలెంలో..

పెనుగొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయని రామన్నపాలెం సర్పంచ్ యర్రంశెట్టి బుజ్జి అన్నారు. గురువారం రామన్నపాలెంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిటల్ బోర్డు ఆవిష్కరించి, వైఎస్సార్ సీపీ జెండాను ఎగురువేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్లు నల్లిమిల్లి బాబిరెడ్డి, పలివెల శ్రీను కాసాని శ్రీను, మండల ఉపాధ్యక్షుడు పులిదిండి వెంకటేశ్వరరావు, గ్రామ అధ్యక్షుడు సయ్యపు రెడ్డి శ్రీను, పోడూరి రామయ్య, ఏఎంసీ డైరక్టరు కుసుమే రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



పాలకొల్లు అర్బన్: వెలమగూడెంలో ఫ్లెక్సీ ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)



నరసాపురం: 2వవార్డు సచివాలయం వద్ద మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణ



పెనుమంట్ర: మల్లిపూడిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేస్తున్న నాయకులు



పెనుగొండ: రామన్నపాలెంలో డిజిటల్ బోర్డు ఆవిష్కరిస్తున్న నాయకులు

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



రామన్నపాలెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మొగల్తూరు మండలంలోని రామన్నపాలెం-2 సచివాలయం ఆర్బీకే వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతవారణ పరిస్థితుల దృష్ట్యా కోతకు సిద్ధంగా ఉన్న రైతులు ధాన్యాన్ని వెంటనే పట్టుబడి పట్టేలా చూడాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీ ఈదా అనిల్ కుమారి, ఏవో అబ్దుల్ రహీం, రైతులు పెనుమత్స సుబ్బరాజు, పెనుమత్స రంగరాజు, పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

హిందూ ధర్మపరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పాదయాత్ర



హిందూ ధర్మపరిరక్షణ ఆధ్వర్యంలో పాదయాత్ర చేస్తున్న భక్తులు

పెనుమంట్ర: హిందూ ధర్మపరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పెనుమంట్ర వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తేతలి సుధీర్‌రెడ్డి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న 9 వారాల 9 ప్రముఖ ప్రముఖదేవాలయాల సందర్శన 3వ పాదయాత్ర గురువారం పెనుమంట్ర శ్రీకనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నుంచి ఆచంటలోని శ్రీరామేశ్వరస్వామివారి ఆలయం వరకు 18 కిలో మీటర్ల మేర 150 మందికి పైగా భక్తులతో సాగింది. పెనుమంట్రలోని శ్రీకనకదుర్గమ్మ ఆలయం నుంచి ప్రారంభించిన ఈ పాదయాత్ర బ్రాహ్మణచెర్వు, భట్లమగుటూరు, ఆలమూరు మార్టేరు. నెగ్గిపూడి, మీదుగా ఆచంట వరకు 9 ప్రముఖ దేవాలయాలను సందర్శిస్తూ ఆచంటలోని రామలింగేశ్వరస్వామి ఆలయానికి చేరుకుని అక్కడ ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారికి క్షీరాభిషేకం చేశారు. పాదయాత్ర బృందానికి మార్టేరులోని శ్రీ వేకటేశ్వరస్వామి ఆలయం వద్ద ట్రస్టుబోర్డుచైర్మన్ వెలగల చైతన్యప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి దేవాలయం వద్ద వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు అల్లం బులిరెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. పాదయాత్రలో పాల్గొన్న భక్తులకు జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి వేణు దంపతులు పండ్లు పంపిణీ చేసారు. కార్యక్రమంలో వెలగలేరు సొసైటీ అధ్యక్షులు అల్లంభాస్కరరెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు



తణుకు ఆసుపత్రిలో బాధితుల గురించి డాక్టర్‌ను వివరాలు అడుతున్న ఎమ్మెల్యే రంగనాథరాజు

పెనుమంట్ర: మండలంలోని ఆలమూరు గ్రామంలో గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో పెనుమంట్రకు చెందిన శ్రీకనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ తమనంపూడి సాయినారాయణరెడ్డి వైఎస్సార్‌సీపీ సీనియర్ కార్యకర్త చెరుకూరి అప్పలరాజుకు తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరిని 108 వాహనంలో తణుకులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మార్టేరు నుంచి పెనుమంట్ర వైపు మోటారు సైకిల్‌పై వస్తుండగా ఇద్దరిని ఎదురుగా వస్తున్న పెళ్లి బృందంకారు ఢీకొట్టింది. ప్రమాదవార్త తెలియగానే ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు హుటాహుటిన తణుకు ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. అయితే అప్పలరాజు పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైనచికిత్స కోసం విజయవాడ ఆసుపత్రికి తరలించాలని ఆదేశించారు. బాధితుల చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని తాను అందిస్తాననిప్రకటించారు. హిందూ ధర్మపరిరక్షణ పాదయాత్రకు పెనుమంట్ర నుంచి ఆచంట వెళ్లి తిరిగి వస్తున్న ఇద్దరికి ఈ ప్రమాదం జరిగింది. పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి, పోడూరు జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, వైఎస్సార్‌సీపీ మండల మాజీ కన్వీనర్ కర్రి వేణుబాబు పాల్గొన్నారు.

రాజకీయ, సామాజికాభివృద్ధికి మేలు



ఆచంటలో కులగణన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సర్పంచ్ సరోజినీ

పెనుగొండ: రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి పరిచేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కులగణనను ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని ఆచంట సర్పంచ్ కోట సరోజనీ వెంకటేశ్వరరావు అన్నారు. ఈ నెల 27 నుంచి చేపట్టబోయే కులగణనను సమర్థవంతంగా నిర్వహించేందుకు గానూ గురువారం ఆచంట పంచాయతీ వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. బీసీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు 106 కులాలకు పైగా ఉన్న కులాలన్నింటికీ న్యాయం చేసేందుకు సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అడ్డాల పెద్దిరాజు, పట్టణ అధ్యక్షుడు పెచ్చెట్టి సత్యనారాయణ, బొక్కా సుబ్రహ్మణ్యం, నిమ్మన సత్యనారాయణ, కోళ్ల రాజారావు, ఆరుపల్లి శ్రీను, బోరాబత్తుల ముకుంద ప్రియ, తహసీల్దారు సుబ్రహ్మణ్యం, ఎంపీడీఓ నరసింహప్రసాద్, ఈఓపీఆర్డీ మూర్తి బాబు, కార్యదర్శి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఆర్ డాక్టర్ భరతలక్ష్మి

పెనుగొండ: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి రైతులు కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ వరి పరిశోధన సంస్థ ఏడీఆర్, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ భరతలక్ష్మి అన్నారు. గురువారం పెనుగొండలో పెనుగొండ ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్ప్రేయర్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.బ్లాక్ రైస్, రెడ్ రైస్ పండించే రైతులకు కావాల్సిన సాంకేతిక సలహాలను అందిస్తున్నామన్నారు. బ్లాక్ రైసు పండించే రైతులు గ్రూపుగా ఏర్పడి విక్రయాలను నిర్వహిస్తే మరింత లాభం వస్తుందన్నారు. రబీలో నీటి కొరత రాకుండా రైతులు ముందస్తుగా డిసెంబర్ నెలాఖరుకి నాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఏఈపీఓల రాష్ట్ర కో ఆర్డినేటర్ సునీల్ కుమార్, పెనుగొండ ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ చైర్మన్ ఆసు వెంకటేశ్వరరావు, ఉభయ గోదావరి జిల్లాల కోఆర్డినేటర్లు ఎం.బ్రహ్మారెడ్డి, కె.విజయరెడ్డి, సీఈఓ నరేష్, రైతులు ప్రతాప్‌రెడ్డి చిన్నంరెడ్డి, జీవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు త్వరితగతిన చేపట్టాలి



లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): ఇళ్ల స్థలాలు, పట్టాలు పొందిన లబ్ధిదారులు వేగవంతంగా గృహ నిర్మాణాలు పూర్తిచేసి సొంతింటి కలను నిజం చేసుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం, వీరవాసరం మండలాలకు చెందిన 52 మంది లబ్ధిదారులకు గురువారం భీమవరం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఇళ్ల స్థల పట్టాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మంది పేదల సొంతింటి కలను నిజం చేసిన ఘనత సాధించారన్నారు. అలాగే అసైన్డ్ భూములు, ఇనాం భూములు, ఎస్సీ కార్పొరేషన్ భూములకు వర్తిస్తున్న 22ఎ నిబంధనలను తొలగించినట్లు చెప్పారు. కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో శ్రీనివాసులు రాజు, మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, తహసీల్దార్లు ఎం.సుందరరాజు, వై.రవికుమార్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, కొమరాడ సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ మద్దాల రమణ తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణులుగా నమోదు చేయాలి

భీమవరం అర్బన్: కులగణనలో వడ్రంగం, కమ్మరం, కంచరం, స్వర్ణం, శిల్పం పంచవృత్తిదారులను విశ్వబ్రాహ్మణులుగా నమోదు చేయాలని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నక్కా చైతన్య శ్రీనివాస్ కోరారు. భీమవరం మండలం రాయలం గ్రామంలోని విశ్వ బ్రాహ్మణ కమ్యూనిటీ హాలులో గురువారం జరిగిన ఉమ్మడి జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘ కార్యవర్గ సమావేశంలో ప్రభుత్వం చేపడుతున్న కులగణన విధివిధానాలను వివరిస్తూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైతన్య శ్రీనివాస్ మాట్లాడుతూ విశ్వ బ్రాహ్మణ సామాజిక వర్గం వడ్రంగం, కమ్మరం, కంచరం, స్వర్ణం, శిల్పం, జ్యోతిష్య పౌరోహిత్యం కుల వృత్తులను కలిగి ఉందన్నారు. ఇంటింటికీ వచ్చే కులగణన సిబ్బంది వృత్తి పేర్లు కాక విశ్వ బ్రాహ్మణ వెనుకబడిన తరగతుల జాబితాలో బిలో సీరియల్ నెం 21 నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి అప్పల భక్తుల శివకేశవరావు (శివశ్రీ), యండపల్లి పాండురంగాచార్యులు, ముంగండ శివగణేష్, చిట్టూరి కనక దుర్గ, కొమ్మోజు విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలకు గేటు బహూకరణ



వడలి జెడ్పీ పాఠశాలకు గేటు బహూకరించిన దాతను సత్కరిస్తున్న గ్రామస్తులు

పెనుగొండ: వడలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సొసైటీ మాజీ ఛైర్‌పర్సన్ రంభ శ్రీనివాస్ జ్ఞాపకార్థం వారి తండ్రి ప్రస్తుత సొసైటీ ఛైర్‌పర్సన్ రంభ సూర్యనారాయణ గేటు బహూకరించారు. గేటును గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దాత రంభ సూర్యనారాయణను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కాసాని విజయలక్ష్మి పెద్దిరాజు, ఎంపీటీసీ సభ్యురాలుచిటికెన గంగా భవానీ బాబీ, మద్దు శ్రీనివాస రావు, బందారు దుర్గా ప్రసాద్, సీహెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

పెనుగొండ: పెనుగొండ ఈపీడీసీఎల్ సబ్ డివిజన్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల సమస్య పరిష్కార వేదిక 24వ తేదీ శుక్రవారం నిర్వహించనున్నట్లు నరసాపురం ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.సురేష్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదారుల ఫోరం చైర్మన్ విశ్రాంత న్యాయమూర్తి బి.సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించే వేదికలో ఆర్థిక వ్యవహారాల పరిష్కారానికి ఎస్.హరిబాబు, సాంకేతిక సమస్యలపై వి.జనార్దనరావు, డాక్టర్ ఆర్.సురేంద్ర కుమార్‌లు హాజరవుతారన్నారు. వినియోగదారులు వారి సమస్యలను పరిష్కరించుకోవడానికి వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన

పెనుగొండ: ఆచంట మండలం కరుగోరుమిల్లి గ్రామంలో రామాలయం నిర్మాణానికి మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు గురువారం ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. స్థానిక శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఈ ఆలయానికి రూ.10 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ చిల్లే లావణ్య, మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారాం, గ్రామకమిటీ అధ్యక్షుడు ముత్యాల నాగేశ్వరరావు, ముత్యాల జగారావు, మొల్లేటి రామకృష్ణ, కుడిపూడి భవాని ప్రసాద్ పాల్గొన్నారు.

రేపటి నుంచి కంప్యూటర్ కోర్సు శిక్షణ

పాలకొల్లు అర్బన్: మండలంలోని శివదేవునిచిక్కాలలో శనివారం ఉదయం 9.30గంటలకు శ్రీ రాఘవేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత కంప్యూటర్ శిక్షణ, అలాగే ఉచిత కారు డ్రైవింగ్ శిక్షణ కోర్సులను ప్రారంభిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ నిమ్మల అనంత రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ట్రస్ట్ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఉచితంగా కుట్టుమెషీన్లు, ప్రశంసాపత్రాలు అందజేస్తామన్నారు. జాయింట్ కలెక్టర్, నరసాపురం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ చేతుల మీదుగా ఈ కార్యక్రమాలను ప్రారంభిస్తున్నట్లు అనంత రామారావు తెలిపారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన లారీ

భీమవరం: పట్టణంలోని పాలకొల్లు రోడ్డులో రైల్వే ఓవర్ బ్రిడ్జి చర్చి వద్ద గురువారం విద్యుత్ స్తంభాన్ని లారీ ఢీకొనడంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఓవర్ బ్రిడ్జి వద్ద లారీ టర్నింగ్ తిరుగుతున్న సమయంలో అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో స్తంభం విరిగిపోయింది. ఎలక్ట్రికల్ సెన్సార్ సిస్టమ్ కారణంగా ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. లారీ రోడ్డుకు అడ్డంగా ఉండడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. దీంతో ట్రాఫిక్ పోలీసులు స్పందించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

క్లుప్తంగా

బాలిక వైద్యానికి సాయం



సర్మిశినికి చెక్కు అందజేస్తున్న వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెన్మెత్స బుద్ధరాజు

పాలకొల్లు అర్బన్: విద్య, వైద్య, సామాజిక సేవలకు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఫౌండేషన్ కన్వీనర్ పెన్మెత్స బుద్ధరాజు అన్నారు. పట్టణంలోని చింతలతోట మూడవ వీధికి చెందిన నందివాడ సర్మిశిని గత కొంత కాలంగా నరాలకు రక్త ప్రసరణ లేక ఇబ్బందులు పడుతోంది. ఆపరేషన్ నిమిత్తం సహాయం చేయాలని వసుధ ఛైర్మన్ వెంకట్రామరాజును బాధితులు కోరడంతో ఆయన స్పందించి రూ.20 వేలు చెక్కును కన్వీనర్ బుద్ధరాజుకి అందజేశారు. ఈ చెక్కును బాలిక తల్లి మహాలక్ష్మికి గురువారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఎం.రామారావు, రవిశంకర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సత్యనారాయణ వ్రతాలు



సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాల్లో పాల్గొన్న మహిళలు

నరసాపురం: పట్టణంలోని స్టీమర్‌రోడ్డు శ్రీరాజ గోపాలస్వామి ఆలయంలో పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకుని గురువారం సామూహిక శ్రీరమా సత్యనారాయణస్వామి వ్రతాలు చేయించారు. పెద్దసంఖ్యలో మహిళలు ఈ వ్రతాల్లో పాల్గొన్నారు. ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ప్రతీ ఏటా మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వ్రతాలు చేయించినట్టు చెప్పారు. ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

రైల్వే ప్రైవేటీకరణ విధానాలు విరమించుకోవాలి



రైల్వేస్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు

నరసాపురం: రైల్వే ప్రైవేటీకరణ విధానాలను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. రైల్వే ప్రైవేటీకరణను నిరసిస్తూ గురువారం స్థానిక రైల్వేస్టేషన్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 500 రైల్వే స్టేషన్‌లను ప్రైవేటీకరించే యోచనలో మోడీ సర్కార్ ఉందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు తెలగంశెట్టి సత్యనారాయణ, పొన్నాడ రాము. పొగాకు నారాయణరావు, కవురు పెద్దిరాజు పాల్గొన్నారు.

ఆడపిల్లని చదివిస్తే సమాజం అభివృద్ధి



వాలమర్రులో మాట్లాడుతున్న అడ్డాల ప్రతాప్‌కుమార్

పాలకొల్లు అర్బన్: ఆడపిల్లలందర్నీ చదివిస్తే సమాజం విద్య, ఉద్యోగ, ఆర్థికపరంగా అభివృద్ధి చెందుతుందని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అడ్డాల ప్రతాప్‌కుమార్ చెప్పారు. పాలకొల్లు మండలం వాలమర్రులో గురువారం ఆడపిల్లని చదివిద్దాం- ఆడపిల్లని రక్షిద్దాం నినాదంతో ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం సచివాలయ ఆవరణలో మెడికల్ ఆఫీసర్ డా.అడ్డాల ప్రతాప్‌కుమార్ ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో రోగులకు వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, హెచ్‌ఎం అంగర రవికుమార్, సూపర్‌వైజర్ ఎస్‌కే అమ శేశ్వరరావు, ఎంఎల్‌హెచ్‌పీ ఎస్ యువతేజ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

యలమంచిలి: నరసాపురం నుంచి కాజ, యలమంచిలి, ఇలపకుర్రు విద్యుత్ సబ్ స్టేషన్స్ వచ్చే 33 కేవీ లైను మరమ్మతులు, ట్రీ కటింగ్ కారణంగా శుక్రవారం సబ్ స్టేషన్స్ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ నరసాపురం డివిజనల్ ఇంజనీర్ బి సురేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.